14

# జననము మరియు బాల్యము

(మత్తయి 1, 2; లూకా 1, 2)

**1. దర్శనముల వరుస.** – సువార్త చరిత్ర నాల్గు దర్శనముల వరుసతో తెరుచుకుంటుంది.

**ఎ. జెకర్యాకు కలిగిన దర్శనం.** – నిందారహితమైన జీవితంగల ముసలి యాజకుడు జెకర్యా. దేవాలయంలో తన బాధ్యతలను నెరవేర్చుతూ ఉండగా, మెస్సీయా రాకనుగూర్చి దానియేలుకు బయలుపరచిన (దానియేలు 9:21–23) గబ్రియేలను దేవదూత అతనికి ప్రత్యక్షమై, తన భార్యయైన ఎలీసబెతు తనకు కుమారుని కనడంవల్ల అతని ప్రార్థనలకు జవాబు వస్తుందని తెలియజేశాడు. ఆ వాగ్దానానికి గురుతుగాను ముద్రగాను, అది నెరవేరేవరకు అతడు మూగవాడైయుంటాడు.

**బి. మరియకు కలిగిన దర్శనం.** – దావీదు వంశానికి చెందిన మరియ అనే ఒక బంధువురాలు ఎలీసబెతుకు ఉండేది. యోసేపు అనే ఒక యువకునికి ప్రధానం చేయబడినా ఆమె కన్యగానే ఉంది. ఆమె కూడ గర్భవతియై కుమారుని కంటుందనే సందేశంతో అదే దేవదూత పంపబడ్డాడు. ఆమె పరిశుద్ధాత్మ శక్తివలన గర్భం ధరించుతుందని, తనకు పుట్టబోవు శిశువు దేవుని కుమారుడనబడతాడని, మానవాళికి ఆయన రక్షకుడైయుంటాడని ఆ దూత వివరించాడు. సంతోషంతో పొంగిపోతూ, గలిలయలోని నజరేతు అను గృహమునుండి యూదయలోని కొండసీమయందున్న తన బంధువురాలిని దర్శించడానికి ఆమె ప్రయాణం చేసింది.

**సి. యోసేపునకు కలిగిన దర్శనం.** – ఆమె తిరిగి నజరేతునకు వచ్చినప్పుడు ఆమె సంతోషము దుంఖముతో ఆవరింపబడింది. యూదుల మధ్య ప్రధానము వివాహమంత పవిత్రమైనది; ఆ బాంధవ్యాన్ని మీరినట్టు కన్పించిన మరియ కనికరంలేని మరణానికి గురియయ్యే పరిస్థితిలో ఉంది. అయితే మూడవ దర్శనం యోసేపును మహత్తరమైన సంఘటనకు వెలిగించింది; దేవుడు మనకు తోడు అని అర్థమిచ్చే ఇమ్మానుయేలను – ప్రవచన నామముగల కుమారుని గూర్చిన వాగ్దానం చేర్చబడింది (మత్తయి 1:23; యెషయా 7:14తో పోల్చి చూడు).

**2. బేత్లెహేములో పశువుల తొట్టి ఊయల.** – తగిన కాలంలో రెండు వాగ్దానాలు నెరవేర్చబడ్డాయి. దైవికమైన డైరెక్షన్ ప్రకారము జెకర్యా కుమారుడు యోహాను అని పేరు పెట్టబడ్డాడు. కొద్ది నెలల తరువాత, మరియ తన తొలి చూలు కుమారుని కని, దర్శనాన్ని అనుసరించి, యేసు – రక్షకుడని పిలిచారు. ఇక్కడ, యింక అనేక యితర

మార్గాల్లో, అనుకోకుండగనే మానవ ప్లాన్లు దైవసంకల్పంతో అల్లిక చేయబడ్డాయి. మెస్సీయా బేత్లెహేములో జన్మించాలి (మీకా 5:2). మరియ గృహం దూరంగానున్న నజరేతులో ఉంది. కైసరు ఔగస్తు జనాభా లెక్కల చట్టం మరియ యోసేపులను వారి స్వస్థలమైన బేత్లెహేమనే గ్రామానికి నడిపించింది. మార్టిన్ లూథర్ తల్లికి జరిగినట్టే, యింటికి దూరంగా ఉన్నప్పుడు ప్రసవవేదన మర్మాలు మరియను కమ్ముకున్నాయి. సత్రంలో స్థలంలేక పోయింది, దీనులైయున్న ఆ జంట పశువుల శాలలో బసను కనుగొన్నారు. అక్కడ, తన విశాల సామ్రాజ్య సంబంధమైన కార్యకలాపాలలో ఔగుస్తు విరామంలేనివాడై యుండగాను, హేరోదు క్రొత్త దుష్ ప్రవర్తనలకు సిద్ధమౌతుండగను, లోకంలోని జనులతో ప్రతి ఒక్కడు తన మార్గాలను అనుసరించుతూ ఉండగను, మిక్కిలి ప్రాముఖ్యమైన సంభవం అందరికి స్పృహలేనట్టే, దైవ మానవుడు జన్మించాడు.

**3. గొర్రెల కాపరులకు దర్శనము.** – భూలోకము తన రాజు వచ్చిన సంగతి ఎరుగలేదు; కాని పరలోకము నిశ్శబ్దంగా ఉండలేకపోయింది. దేవదూతలు శుభ వర్తమానాన్ని తెచ్చి, "భూమిమీద సమాధానము" కలుగును గాకని (లూకా 2:14) వారు పాట పాడారు. అది రాజులకో రాజ దర్బారులకో, గర్విష్ఠులైన యాజకులకో, లేక ఆడంబరంగల పరిసయ్యులకో కాదు, కాని పేదరికపు ఊహల వద్దకు వచ్చిన దీనులైన గొర్రెల కాపరులకు వినిపించింది. లోక విమోచకునికి పూజ సలిపే ధన్యత తొలిగా భూమిమీద వారికే దక్కింది. "ఆయన మాటలు సంతోషంతో విన్న" (మార్కు 12:37) సామాన్యులకు, వారు ప్రతినిధులుగాను, ముందునడిచిన వారుగాను ఉన్నారు. అట్టివారే ఆయన శిష్యులలో అధిక సంఖ్యాకులుగా ఉన్నారు.

**4. దేవాలయములోని గ్రూపు.** – యూదుల ఆచారాన్ని అనుసరించి, సున్నతి, నామకరణం అనేవి ఎనిమిదవ దినాన ముగిసిపోయాయి. నలభైదినాల అంతంలో, ఆరు మైళ్ల దూరంలో ఉన్న యోరూషలేముకు మరియ అట్టి సందర్భాల్లో అర్పించవలసిన బలులను అర్పించడానికి వచ్చింది (లేవీయ. 12). "దేవాలయమునకు ప్రభువైయున్నవాడు దేవాలయంలో ప్రత్యక్షమయ్యాడు." గంభీరమైన ఆ దేవాలయపు ఆవరణంలో శాస్త్రి మరియు యాజకుని వద్దనుండి ఏ విధమైన గుర్తింపును పొందనొల్లని వారి పేదరికం విదితమైయుంది (లూకా 2:24ను లేవీయ. 12:8తో పోల్చి చూడు). అయితే, బేత్లెహేము కొండల ప్రాంతంలో సహితం భక్తిగల ఆత్మలు దైవికమైన సంస్థలకు తెరువబడిన వారైయుండి, దీర్ఘకాలంగా కనిపెట్టిన మెస్సీయాను సంతోషంతో గుర్తించారు. వారిలో యిద్దరు ముసలివారైన సుమెయోను, హన్నాలు ఉన్నారు. హెబ్రీ జనాంగాన్ని ఘనంగా తీర్చి దిద్దిన ప్రవచన ఆత్మకును, యేసును మెస్సీయాగా బహిరంగంలో ప్రకటించిన వారికిని ప్రతినిధులుగా ఉన్నారు.

**5. జ్ఞానుల సందర్శనం.** – బేత్లెహేము శిశువు ఊయలచుట్టు చేరింది ఇశ్రాయేలీయుల ప్రవక్తల గ్రామస్థుల ఆత్మలే కాదు. వరప్రసాదము పొందిన బహు దూర నివాసులు ప్రత్యక్షతతో ఉల్లాసం పొందారు. క్రీస్తును పూజింప వచ్చినవారి పరిధిలో వారు అన్య జనులకు ప్రతినిధులుగా నిలిచారు. "ఇదిగో తూర్పు దేశపు జ్ఞానులు యెరూషలేమునకు వచ్చి – యూదులకు రాజుగా పుట్టిన వాడెక్కడనున్నాడు? తూర్పు దిక్కున మేము ఆయన

నక్షత్రము చూచి, ఆయనను పూజింప వచ్చితిమని చెప్పిరి" (మత్తయి 2:1, 2). వారి పేర్లు, దేశాల పారంపర్యం, నక్షత్రమును గూర్చిన వారి ఊహలు, వారి జ్ఞానమును గూర్చిన కొలత నిష్ ప్రయోజనమైయుంటాయి.

**6. హేరోదు యొక్క శాసనం, ఐగుప్తుకు పోవడం.** – బహు వేదనకరమైన వ్యాధితో హేరోదు వేగంగా క్రుంగిపోతున్నాడు. అతడు నెమ్మది లేకుండ ఉండడానికి ప్రతి విధమైన కారణముంది. ఎందుకంటే, అతని సింహాసనం అతని క్రూర ద్వేషానికి గురియైన వారిమీద ఆధారపడియుంది. ముసుగు వేసికున్న దేశ ద్రోహము అతని రాజ్యమంతటిని అలుము కుంది. అట్టి కాలంలో, అలాటి మనుష్యునికి జ్ఞానుల విచారణ కత్తిపోటులా ఉంది. కాని ఒక ప్రక్క భయాందోళన, మరియొకవైపు హత్య చేసే ఉద్దేశంగలవాడై, వారు ఆ శిశువును కనుగొన్న తరువాత వర్తమానం తనకు తెమ్మని జ్ఞానులకు ఆజ్ఞాపించాడు. అందుకున్న దైవ సందేశానికి లోబడినవారై, మరొక మార్గాన వారు యింటికి వెళ్లారు. బేత్లెహేము, దాని పరిసర ప్రాంతంలోని శిశువులపై హేరోదు క్రూరంగా ప్రవర్తించాడు. అయితే పాప నివారణకై తన్ను తాను యిష్టపూర్వకంగా బలియగుటకు సిద్ధమై సమర్పించుకునే వరకు ఏదియు ఆయన జీవితంపై పనికి రాదు. "అతడు తన కత్తిని గూటిలో గ్రుచ్చాడు గాని పక్షి మాత్రం ఎగిరిపోయింది." దైవికమైన నడిపింపుకు ఎల్లవేళల అప్రమత్తంగానున్న యోసేపు, హేరోదు అధికార పరిధిని దాటి ఐగుప్తుకు తప్పించుకొని పోయినా, యూదుల జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతంలోనే శిశువును ఉంచాడు. హేరోదు త్వరలోనే చనిపోయాడు, అయితే అర్కెలాయు తన తండ్రి సింహాసనానికిని, యూదయలో అతని పాలసీకిని వారసుడైనట్టున్నందున, యోసేపు నజరేతులోనున్న తన యింటికి తిరిగి వచ్చాడు.